# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 83 ప్రకాశం, సోమవారం 22- 12 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## చిన్నారులకు పోలియో చుక్కలు



ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి, సింగరాయకొండ మండలంలోని శానంపూడిలో 0 నుంచి 5 సంవత్సరాలు లోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేయించామని ఏఎన్ఎం పి.లక్ష్మీ గాయత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త అరుణ కుమారి ,అంగన్వాడీ కార్యకర్త పి .ఏసుదయమ్మ ,అంగన్వాడీ ఆయా –దార్ల సులోచన గ్రామ నాయకులుపులివర్తి లక్ష్మీనారాయణ, పులివర్తి బసవయ్య, మందలపు బ్రాహయ్య, చిగురుపాటి వెంకట్రావు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:

### ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కావలి,



కంచర్ల మల్లికార్జున రావు క్రైం కౌంటర్ ప్రతినిధి,పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.ఆముసునూరు 15వ వార్డు జడ్పీ హైస్కూల్%శ్రీ%లో జరిగినపల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆర్డిఓ వంశీకృష్ణ,వైద్య అధికారులు, వార్డు నాయకులతో కలిసి ఆయన ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఐదు సంవత్సరాలలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలను వేయించాలని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలియో వంటి వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, వార్డు నాయకులు తదితరులు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు ..ఎం ఎల్ ఏ ఇంటూరి



క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,పల్స్ పోలియో సందర్భంగా పట్టణంలోని జనార్ధన కాలనీ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో జరిగిన కార్యక్రమానికి ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం హాజరయ్యారు. చిన్నారులకు ఆయన స్వయంగా పోలియో చుక్కలను వేశారు. 0..5 సంవత్సరాల లోపు నర్లకు పోలియో చుక్కలను వేయించాలని ఆయన కోరారు. తల్లిదండ్రులు మరచిపోకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలను వేయించాలని, పోలియో రహిత సమాజం కోసం సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొర్రపాటి అనూష, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. తొలుత ఆయనకు వైద్య సిబ్బంది, పార్టీ నాయకులు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిహెచ్ఓ రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు డాక్టర్ బ్యూ గ్రేస్, డాక్టర్ స్టెల్లా కారుణ్య, పీహెచ్ఎన్ ఐ పద్మావతి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, వార్డు అధ్యక్షులు షేక్ నాగూర్, పొడపాటి మాధవ, పువ్వాడి కోటయ్య, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, కూనం నరేంద్ర గడ్డం మాలకొండయ్య, గుర్రం మధు, ముచ్చు వేణు, పులి నాగరాజు, చుండూరి శ్రీను, షేక్ కాలేషా, యర్ర ముసలయ్య, దనేకుల ప్రసాద్, మేడ మల్లికార్జున, మురారిశెట్టి వెంకట సుధీర్, గుమ్మ శివ, పట్టణంలోని ఆయా వార్డు అధ్యక్షులు అనుబంధ సంఘాల సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న’ జన్మదిన వేడుకలు




క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వైయస్సార్సీపీ కార్యాలయంలో పండగ వాతావరణంలో ఆదివారంజరిగాయి.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారికి నమస్కారాలు, జగనన్నకి జన్మదిన శుభాకాంక్షలను తెలుపుతూ కేక్ ను కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అన్న రాబోయే రోజుల్లో మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవలంటూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో మరోసారి ఈ రాష్ట్రానికి ముఖ్య మంత్రి హెూదాలో అన్ని విధాలుగా పరిపాలించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని చెప్పారు. ప్రస్తుతం మీరు లేని లోటు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఇప్పుడు తెలిసివచ్చింది, తప్పు చేశాము జగనన్న అని చెప్పుకుంటున్నారు. మరోసారి మాకు అవకాశం వస్తే మిమ్మల్ని ముఖ్యమంత్రిని చేసుకుంటాము అని ప్రజలు అంటున్నారు. ఈ రోజు ఏ గ్రామానికి వెళ్ళిన, ఏ ఊరికి వెళ్ళిన స్వచ్ఛందంగా కేకు కట్ చేసి తీసుకోనివచ్చి జగన్ కు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, జిల్లా జాయింట్ సెక్రెటరీ తోకల కొండయ్య,రాష్ట్ర బూత్ కమిటీ సభ్యులు గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, రాష్ట్ర కల్చరల్ విభాగం అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు,జిల్లా ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం,జిల్లా యాక్టివిటీ సెక్రటరీలు చీమల రాజా, పాశం కొండయ్య,గారా మనోహర్, నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు యరమాల నాగభూషణం, ఎస్సీ సెల్ అధ్యక్షులు దగ్గు మాటి కోటయ్య, క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు ఉచ్చులూరి రవీంద్ర, జంగిలి ఇశ్రాయేలు,రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు పెయ్యాల రమేష్,ఉప్పుటూరి నాగేశ్వరరావు, కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు, మున్సిపల్ వింగ్ సెక్రెటరీ నగల్ల నారయ్య, పల్నాటి చెన్నయ్య,పట్టణ ఉపాధ్యక్షులు యడ్ల మాధవరెడ్డి,తల్లపనేని గోపి, షేక్ హమీద్, షేక్ రహీం,షేక్ సుల్తాన్, సయ్యద్ సుభాని, ద్రోణాదుల చైతన్య, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు,కందుకూరు నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షులు తుళ్లూరి ఆదిలక్ష్మి,దేవరకొండ ఆదిలక్ష్మి, కొత్తగొర్ల వసంత లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం, పట్టణం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు, పాలాభిషేకం.....



క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా... మార్కాపురం పట్టణం మాజీ శాసనసభ్యులు జంకె నివాసం వద్ద మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి , 54వ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్ సీపీ పరిశీలకులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు శ్రీ జంకె వెంకటరెడ్డి మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్త పాల్గొన్నారు

## వైఎస్ జగన్ బర్త్ డే.. శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్, వైఎస్ షర్మిల



క్రైం కౌంటర్ న్యూస్ డిసెంబరు 21, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజు నేడు. నేడు, డిసెంబర్ 21, ఆదివారం నాడు జగన్ తన 53వ పుట్టిన రోజు జరుపుకుంటున్నారు. జగన్ బర్త్‌డే సందర్భంగా వైసీపీ నేతలు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. జిల్లా పార్టీ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్నారు. పుట్టిన రోజు సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, ఏపీసీసీ చీఫ్, జగన్ సోదరి వైఎస్ షర్మిల ఎక్స్ (%ఠ%) వేదికగా ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ ముఖ్యమంత్రి జగన్ పుట్టిన రోజు సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ మేరకు పవన్ తన ఎక్స్ ఖాతాలో.. ‘వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం, సుఖ సంతోషాలు అందించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను’ అని రాసుకొచ్చారు.

అలానే ఏపీసీసీ చీఫ్, జగన్ సోదరి వైఎస్ షర్మిల కూడా ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ‘%జూ% అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా’ అంటూ షర్మిల తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ రెండు పోస్టులు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. షర్మిలకు, జగన్‌కు మధ్య గత కొన్నాళ్లుగా మాటలు లేవు.

ఇదిలా ఉంటే జగన్ బర్త్ డే సందర్భంగా.. రాజమండ్రి వైసీపీ నేతలు నగరంలో.. మాజీ సీఎం భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గోదావరి మధ్య బ్రిడ్జి లంకలో వైఎస్ జగన్ భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఇదిలా ఉంటే.. తాడేపల్లిలో.. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫొటోలతో కూడిన వైఎస్ జగన్ కటౌట్ ఇప్పుడు నెట్టింట నెట్టింట వైరల్ అవుతోంది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన బీఆర్ఎస్ వ్యక్తి వైఎస్ జగన్ మీద అభిమానంతో ఈ ఫ్లెక్సీ ఏర్పాటు చేయించినట్లు తెలిసింది.

## తాతను మించిన మనవడు..






క్రైం కౌంటర్ న్యూస్ డిసెంబరు 21, సాధారణంగా తండ్రిని మించిన తనయుడు అనే సామెత వింటుంటాం.. కానీ ఆ చిచ్చర పిడుగు మాత్రం తాతను మించిన మనవడు అయ్యాడు. తన తాత పీజీ స్టాటిస్టిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధిస్తే, ఆయన మనవడు ఏకంగా గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించి తాతను మించిన మనవడు అనిపించుకున్నాడు. ఇంతకీ గోల్డ్ మెడల్ సాధించిన ఆ తాత ఎవరు? గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన ఆ మనవడు ఎవరు..? తెలుసుకుందాం. పొంగురు నారాయణ.. నారాయణ విద్యాసంస్థల అధిపతిగా ఏపీ మంత్రిగా అందరికి సుపరిచితమే. అయితే ఆయన నాడు పీజీ స్టాటిస్టిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధిస్తే, ఆయన మనవడు గంటా జిష్ణు ఆర్యన్ కేవలం 8 ఏళ్ల పసిప్రాయంలోనే గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించాడు. ఔరా అనిపించుకున్నాడు..! నారాయణ కూతురు షరణి గంటా రవితేజల కుమారుడు గంటా జిష్ణు ఆర్యన్ రికార్డ్ ఫీట్ సాధించి ఔరా అనిపించాడు. గోల్డెన్ రేషియోగా పిలువబడే ఫై అనే సంఖ్యలో ఉన్న 216 దశాంశ స్థానాలను 60 సెకన్లలో చెప్పి గిన్నిస్ రికార్డుల్లోకెక్కాడు జిష్ణు ఆర్యన్. గోల్డెన్ రేషియోపై సాధారణంగా గుర్తుంచుకోవడం కష్టం.

